క్లుప్తంగా

'సంజీవని'పై దృష్టి పెట్టాలి

అమలాపురం రూరల్: ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్ట్ సంజీవని అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్ట్ సంజీవనిలో భాగంగా జిల్లాలోని పీహెచ్ సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులను హెల్త్‌ఎక్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానం చేస్తారని చెప్పారు. ప్రతి పౌరుడి అభా ఐడీని ఈ వ్యవస్థకు అనుసంధానించడం ద్వారా వారి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరుస్తారని తెలిపారు. తద్వారా ఆ రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా గత వైద్య రికార్డులను సులభంగా పరిశీలించి, తదనుగుణంగా చికిత్స అందించే అవకాశం కలుగుతుందని చెప్పారు.

టోల్‌ఫ్రీ నంబర్లు 104, 15537 ద్వారా సంబంధిత ఆసుపత్రుల్లో వైద్యుల లభ్యతను తెలుసుకోవడంతో పాటు అపాయింట్‌మెంట్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో సంజీవని మిత్రలు అందుబాటులో ఉంటారని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో అమలాపురం ఆర్‌డీఓ కె.సరళావతి, వైద్య, ఆరోగ్యం, ప్రభుత్వాసుపత్రుల సమన్వయ, విద్యా శాఖల అధికారులు ఎం.దుర్గారావుదొర, కె.కార్తిక్, మహబూబ్ బాషా, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శంకరరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ చక్రవర్తి, డిస్ట్రిక్ లీడ్ టాటా ఎండీ స్పెషలిస్ట్ ఎంఎస్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిని కాపాడుకుందాం

- దెబ్బతిన్న తోటలకు చికిత్స చేయాలి
- కొన్ని జాగ్రత్తలతో నష్ట నివారణ
- ఉద్యాన శాఖ జిల్లా అధికారి రమణ



బీవీ రమణ

ఐ.పోలవరం: అర్నబ్ తుపాను కోనసీమ జిల్లాలోని ఉద్యాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈదురుగాలుల ధాటికి కొబ్బరి చెట్ల మొవ్వలు మెలి తిరగడంతో పాటు మట్టలు విరిగి వేలాడుతున్నాయి. పలుచోట్ల చెట్లు వంగిపోగా, మరికొన్ని చోట్ల పూత, పిందెలు దెబ్బతిన్నాయి. అరటి, బొప్పాయి తదితర తోటలకూ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న తోటలను రైతులు కాపాడుకోవాలని, అందుకోసం కొన్ని చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి బీవీ రమణ తెలిపారు.. ఆ వివరాల ప్రకారం..

- తుపానుకు దెబ్బతిన్న తోటల్లో సకాలంలో యాజమాన్య చర్యలు చేపట్టకపోతే కొబ్బరి చెట్లకు మొగ్గకుళ్లు, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు ముప్పు పొంచి ఉంది. మెలి తిరిగిన మొవ్వ నుంచి కొత్త ఆకు సాధారణంగా విచ్చుకోవడానికి రెండు, మూడు నెలల సమయం పడుతుంది. ఈ లోపు మొవ్వను కాపాడుకోవడంతో పాటు చెట్లకు అవసరమైన పోషకాలు అందించడం కీలకం.
- ముందుగా తోటల్లో నిలిచిన ముంపు నీటిని మురుగు కాలువల ద్వారా బయటకు పంపించాలి. నేలలో తేమ తగ్గిన తర్వాతే అంతర సేద్యం, ఎరువుల వినియోగం చేపట్టాలి.



మొవ్వ దెబ్బతిన్న కొబ్బరి చెట్టు

- చెట్లలో పూర్తిగా విరిగిపోయిన మట్టలు, ఎండిపోయిన ఆకులు, కుళ్లిపోతున్న భాగాలు, పాడైన పూత, పిందెలను పదునైన కత్తితో జాగ్రత్తగా తొలగించాలి. పచ్చిగా ఉన్న లేత ఆకులను బలవంతంగా తీసివేయకూడదు.
- చెట్టు కాండం పైభాగంలో, ఆకుల సందుల్లో పేరుకుపోయిన ఎండు పీచు, చెత్తను తొలగించి గాలి, వెలుతురు ప్రసరించేలా చూడాలి. మొవ్వ భాగంలో ఏర్పడిన గాయాల ద్వారా మొగ్గకుళ్లు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొవ్వ, ఆకుల మొదళ్లు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. మొవ్వలో పగుళ్లు, గాయాలు ఉంటే 10 శాతం బోర్డో పేస్ట్ పూయాలి. ముందస్తు రక్షణగా పొటాషియం ఫాస్ఫోనేట్ వినియోగించవచ్చు.



కొబ్బరి చెట్టుకు ఏర్పాటు చేసిన లింగాకర్షక బుట్ట

- గాయపడిన మొవ్వ నుంచి వచ్చే వాసనకు కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగులు వస్తాయి. వాటి నివారణకు వేపపిండి, ఇసుకను సమాన భాగాలుగా కలిపి మొవ్వలోని లేత ఆకుల కణుపుల సందుల్లో వేయాలి. అవసరాన్ని బట్టి క్లోరం ట్రానిలిప్రోల్ 0.4 శాతం మందును సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించాలి. తోటలో ఎకరానికి ఒకటి లేదా రెండు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం ద్వారా పురుగుల ఉధృతిని అరికట్టవచ్చు.
- తుపాను గాలులకు చెట్లు వంగినా, వేర్లు పైకి లేచినా మొదళ్ల చుట్టూ సారవంతమైన మట్టిని ఎగదోసి గట్టిగా తొక్కాలి. తుపాను తగ్గిన 15-20 రోజుల తర్వాత వేర్ల వ్యవస్థ కుదుటపడిన అనంతరం ఒక్కో కొబ్బరి చెట్టుకు 500 గ్రాముల యూరియా, కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 500 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, 50 గ్రాముల బోరాక్స్ అందించాలి.
- **అరటి తోటలో గెలలు వేసే దశలో ఉన్న మొక్కలకు ఒక్కోదానికి 100 గ్రాముల యూరియా, 80 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చొప్పున 20-25 రోజుల వ్యవధిలో రెండు, మూడు విడతలుగా అందించాలి. పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని ఆకులు తడిచేలా పిచికారీ చేయాలి.** సిగటోకా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రోపికొనజోల్ వినియోగించాలి. దుంపకుళ్లు సోకిన మొక్కలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. గెలలు వచ్చిన చెట్లకు వెదురు కర్రలతో ఊతమివ్వాలి.
- బొప్పాయి తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. కాండం కుళ్లు, ఇతర తెగుళ్ల లక్షణాలు కనిపిస్తే ఉద్యాన శాఖ నిపుణుల సూచనల మేరకు నివారణ మందులు వాడాలి. పండు ఈగ ఉధృతిని అరికట్టేందుకు ఎకరాకు 10-15 మిథైల్ యూజినాల్ ఎరలను ఏర్పాటు చేసుకోవాలి.
- కూరగాయలు, తమలపాకులు, పసుపు పంటలో ముంపు నీటిని బయటకు పంపించి ఆకుమచ్చ, దుంపకుళ్లు తెగుళ్ల నివారణకు సిఫార్సు చేసిన మందులు వినియోగించాలి.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

అమలాపురం టౌన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకూ జరుగుతాయని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 గ్రంథాలయాలు 100, విలేజ్ గ్రంథాలయాలు 4 ఉన్నాయన్నారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు, గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. శనివారం బాలల దినోత్సవంతో పాటు గ్రంథాలయ వారోత్సవాలు కూడా ప్రారంభిస్తారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులపై ప్రసంగ సభలు, 17న కవి సమ్మేళనాలు, 18న గ్రంథాలయాలపై విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవాలు, చివరి రోజైన 20వ తేదీన అక్షరాస్యత దినోత్సవాలు, సామూహిక పుస్తక పఠనం, వారోత్సవాల ముగింపు సభలు నిర్వహించి, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని కుమారి తెలిపారు.

రెండో శనివారం వర్కింగ్ డే

ముమ్మిడివరం: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు శనివారం వర్కింగ్ డేగా ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. తుపాను వర్షాల కారణంగా పాఠశాలలకు కంపెన్సేటర్ సెలవులు ఇచ్చినందున ఆ సెలవులను భర్తి చేసేందుకు రెండో శనివారం వర్కింగ్ డేగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు డిప్యూటీ విద్యాశాఖాధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎస్సైపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

అమలాపురం టౌన్: అమలాపురం పట్టణంలో గత నెల 21న జరిగిన దసరా ఉత్సవాల ఊరేగింపుల్లో విధులు నిర్వహిస్తున్న ఐ.పోలవరం ఎస్సై ఎంవీవీ రవీంద్రబాబుపై దాడి చేసిన కొంకాపల్లి వీధి ఉత్సవ కమిటీకి చెందిన స్థానిక బీవీఎన్ కాలనీ వాసి తోలేటి సాయి దుర్గా వినయ్‌కుమార్‌ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి స్థానిక సెకండ్ ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ అతడికి 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. దీంతో అతడిని కాకినాడ సబ్ జైలుకు తరలించామన్నారు. దసరా ఊరేగింపుల్లో స్థానిక ముమ్మిడివరం గేటు సెంటరులో ఎస్సైపై కొంకాపల్లికి చెందిన కొంత మంది ఉత్సవ కమిటీ ప్రతినిధులు దాడిచేసినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా తొందర్లలోనే అరెస్ట్ చేస్తామన్నారు. అప్పట్లో ఐ.పోలవరం ఎస్సై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కర్పూరం.. అపురూపం..



ఇంటి పెరటిలోని కర్పూరం మొక్కతో రామం

కొత్తపేట: స్థానిక కమ్మిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన పురోహితుడు పెద్దింటి రామచంద్ర శ్రీహరి (రామం) ఇంట కర్పూరం మొక్క ఆకట్టుకుంటోంది. అరుదైన మొక్కలను సేకరించే హాబీ ఉన్న ఆయన తాజాగా కర్పూరం మొక్కను సేకరించారు. ఈ మేరకు శుక్రవారం కొత్తపేటలో విలేకరులకు ఈ మొక్క వివరాలు వెల్లడించారు. కడియపులంక సత్యదేవ నర్సరీ వారు తన కున్న అరుదైన మొక్కల సేకరణపై ఆసక్తిని గమనించి, నర్సరీకి వచ్చిన అరుదైన మొక్కలు ఇస్తుంటారన్నారు. దానిలో భాగంగా ఈ కర్పూరం మొక్కను బహూకరించారని తెలిపారు. మనం నిత్యం పూజలో వెలిగించే హారతి కర్పూరం, ప్రసాదాల్లో వాడే పచ్చ కర్పూరం ఈ మొక్క నుంచే తయారు చేస్తారన్నారు. ఈ మొక్క ఆకులు, బెరడు తీసి వాటిని కుండలో వేసి, నీరు పోసి ఉడికించగా వచ్చే ఆవిరిని పళ్లెంలోకి పడతారని, ఆ నీరు చల్లారిన తర్వాత గడ్డ కట్టి కర్పూరంగా తయారవుతుందన్నారు.

ఖైద్య కళాశాలల ప్రై'వేటు'కు కూటమి సర్కారు స్కెచ్

అమలాపురం టౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం స్కెచ్ వేస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, పార్టీ మండపేట నియోజకవర్గ పరిశీలకుడు వంటెద్దు వెంకన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అన్నింటినీ ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వం చివరకు మెడికల్ కాలేజీలను సైతం వ్యాపార వస్తువులుగా చూస్తోందని దుయ్యబట్టారు. విద్యా వ్యవస్థకు మీరు చేసే మేలు ఇదా అని ప్రశ్నించారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి, అందులో 5 ప్రారంభించి, 3 కాలేజీల్లో తరగతులు సిద్ధం చేశారని గుర్తు చేశారు. మిగిలిన కాలేజీల నిర్మాణాలు కూడా దాదాపు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇలా పూర్తవుతున్న కాలేజీలకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీకి ఎవరూ ముందుకు రాలేదని, దీంతో, రూ.వందల కోట్ల విలువైన భూములు నిరుపయోగంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూములను అయినకాడికి లీజుకు ఇచ్చేందుకు, తమకు కావాల్సిన వారికే కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పుడు దొడ్డిదారిన కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. సగానికి పైగా మెడికల్ సీట్లు అమ్ముకునే అవకాశం ఇచ్చి బీజీఎఫ్ పేరుతో రూ.1,630 కోట్లు మళ్లించడం దారుణమని అన్నారు. జగన్‌కు కీర్తిప్రతిష్టలు వస్తాయన్న అక్కసుతోనే మిగిలిన మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వమే మెడికల్ కాలేజీల సిబ్బందికి జీతాలిస్తూ ప్రైవేటు వారికి కాలేజీలను అప్పగించడం స్కామ్ కాదా అని నాయుడు ప్రశ్నించారు.

జాతీయ బాక్సింగ్ పోటీలకు 23 మంది ఎంపిక



జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు, కోచ్‌లు

పిఠాపురం: జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు 23 మంది ఎంపికయ్యారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ వెంకటరెడ్డి, పీడీ రామారావు తెలిపారు. పిఠాపురం ఆర్ఆర్‌బీ హెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ఈ నెల 11 నుంచి 13 వరకు 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బాల బాలికల బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. వీటికి రాష్ట్ర నలుమూలల సుమారు 230 మంది బాక్సర్లు తరలి వచ్చారు. ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా విశాఖపట్నం నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో 11 మంది బాలురు, 12 మంది బాలికలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. వీరందరూ త్వరలో హర్యానాలో జరగనున్న జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-19 బాక్సింగ్ పోటీల్లో రాష్ట్ర తరపున బరిలోకి దిగనున్నట్లు నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, పోటీల అబ్జర్వర్ అప్పలరాజు, పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డీఆర్‌కే రెడ్డి, ప్రఖ్యాత ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-17 సెక్రటరీ పి.శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రధాన కార్యదర్శి మాచారావు, మాజీ స్కూల్ గేమ్స్ సెక్రటరీ లంక జార్జి, యస్.మహేంద్రన్ తదితరులు విజేతలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.

భవనం నుంచి దూకేసిన విద్యార్థి మృతి

గండేపల్లి: సూరంపాలెం పరిధిలోని ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై యాపీ శివ నాగబాబు తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన దీక్షితుల లలిత సుబ్రహ్మణ్యం (18) గురువారం ఆ కళాశాల భవనం పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన విషయం పాఠకులకు విధితమే. చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం గురువారం రాత్రి మృతి చెందాడని, తండ్రి శ్రీనివాసమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్క అడ్డురావడంతో ఆటో బోల్తా : డ్రైవర్ మృతి

రాజమహేంద్రవరం రూరల్: ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన బొమ్మూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హుకుంపేట వెంకటగిరి ప్రాంతానికి చెందిన పెంటగట్ల రాంబాబు (45) అద్దె ఆటోలో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ప్రతి రోజు రాజమోలులో అద్దె ఆటో తీసుకుని దివాన్‌చెరువు వెళ్లి పండ్లు కొనుగోలు చేసి, బొమ్మూరు పెట్రోల్ బంకు వద్ద విక్రయిస్తుంటాడు. గురువారం రాత్రి ఆటోను యజమానికి ఇచ్చేందుకు రాజమోలుకు వెళ్తుండగా, బొమ్మూరు ఎలక్ట్రికల్ ఆఫీస్ ఎదురుగా కుక్క అడ్డొచ్చింది. దీంతో సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. డ్రైవర్ రాంబాబుకు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య పెంటగట్ల వరలక్ష్మి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మూరు ఎస్సై జుబేర్ కేసు నమోదు చేశారు.

మోటార్ సైకిల్ అదుపు తప్పి వ్యక్తి మృతి

గండేపల్లి/జగ్గంపేట: మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో రోడ్డుపై పడిపో యి ఓ వ్యక్తి మృతి చెందాడు. జగ్గంపేట ఎస్సై టి.రఘునాథ రావు తెలిపిన వివరాలివి.. గోకవరం మండలం మల్లవరానికి చెందిన తోట దుర్గా ప్రసాద్ (22) గురువారం రాత్రి మోటార్ సైకిల్‌పై ఇంటి నుంచి జగ్గంపేట వైపు వస్తున్నాడు. రాజపూడి శివారు సిరామిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు మరమ్మతులు జరుగుతున్న ప్రదేశంలోకి వచ్చేసరికి మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ తలకు తీవ్రగాయమై మృతి చెందాడు. మృతదేహానికి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట సీహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం బంధువులకు అప్పగించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

16 నుంచి మానవ హక్కుల కమిషన్ క్యాంప్ కోర్టు

అమలాపురం రూరల్: రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నెలవారీ క్యాంప్ కోర్టు ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకూ రాజమహేంద్రవరంలో జరుగుతుందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. దీనికి జిల్లాకు చెందిన సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో, అవసరమైన రికార్డులతో హాజరు కావాలని ఆదేశించారు. రోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ క్యాంప్ కోర్టు నిర్వహిస్తారన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి పరిధిలోని నాలుగు జిల్లాలకు సంబంధించి క్యాంప్ కోర్టు వ్యవహారాల సమన్వయం కోసం రంగంపేట తహసీల్దార్ పీహెచ్‌జీఆర్ పాపారావును లైజన్ అధికారిగా నియమించారని తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

ఆఫీస్ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **1) తలాటం వెంకట రమణ,** తండ్రి: నాగేశ్వరరావు, బిజినెస్, డి.నెం. 4-9, తాళ్ళరేవు రోడ్, కాజులూరు మండలం-533468. తూర్పుగోదావరి జిల్లా. **2) తలాటం సత్య,** భర్త: వెంకట రమణ, హౌస్‌వైఫ్, డి.నెం. 4-9, తాళ్ళరేవు రోడ్, కాజులూరు మండలం-533468. తూర్పుగోదావరి జిల్లా. **3) పైడికొండల రాజేశ్వరరావు,** తండ్రి: స్వామినాయుడు, డి.నెం. 1-184, జగన్నాధగిరి, కాజులూరు మండలం- 533262, తూర్పుగోదావరి జిల్లా. వారు **ది.22.08.2024 నాటి లోన్ అగ్రిమెంట్ నెం. KKNDATF2408080004 గానూ ది. 13.03.2026 నాటికి చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.74,70,460/- (అక్షరాల డబ్బై నాలుగు లక్షల డబ్బై వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది.14.03.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 18.03.2026 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

చెన్నైలోని గౌరవ ఎన్‌సిఎల్‌టి వారిచే తేది.09-11-2022 యొక్క ఉత్తర్వులు సి.పి. నెం.69-76 ఆఫ్ 2022 ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడినది. తదనందరం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉన్న కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పు మేరకు జరిగిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్" ప్రకారం ది.30-11-2022 నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరును **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 12-11-2026న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది. 13.03.2026 నాటికి చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.74,70,460/- (అక్షరాల డబ్బై నాలుగు లక్షల డబ్బై వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది.14.03.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగాఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తుల వివరములు

గతంలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిష్ట్రీ, కాజులూరు మండలం, కాజులూరు గ్రామ పంచాయితి, కాజులూరు గ్రామము, ఎస్.నెం.607/59, మొత్తం య 2.16 సెంట్లు విస్తీర్ణంలో, దక్షిణ వైపున ఉన్న య 0.62 సెంట్ల భూమి నుండి డి.నెం. 6-107 గల ఇల్లు మరియు స్థలం య 0.08 సెంట్లు లేదా 387.2 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని ఈజీమెంటరీ హక్కులతో సహా. సరిహద్దులు: తూర్పు: 149 చిక్కాల సత్యనారాయణ (సత్యం) భవనం మరియు స్థలం లింక్స్, పడమర: 149 లింక్స్ లేన్, దక్షిణం: 49 లింకులు, రాజ వీధి, ఉత్తరం: 49 లింకులు తలాటం సూర్యనారాయణ స్థలం.

తేది : 12.11.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : కాకినాడ. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, పిఠాపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 94909 92552

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు నిర్మొహాటశ్వత స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాచెట్టిన చరాస్తుల/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా ఫున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు: మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్, డి.నెం.1-7-53/4, ప్లాట్ నెం.11, బ్లాక్ నెం.ఎఫ్ 5 & ఎఫ్6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పు గోదావరి జిల్లా - 533440. **శ్రీమతి శాంతిప్రియ కేదారిశెట్టి (మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్ య